మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :360 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 30-05-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# గద్దర్ అవార్డుల ప్రకటన



ప్రతిష్టాత్మక గద్దర్ సినిమా అవార్డులను తెలంగాణ ప్రభుత్వం గురువారం ప్రకటించింది. టీఎఫ్ డీసీఛైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు రాగా వాటిని పరిశీలించిన అనంతరం అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు. కాగా సుమారు 14 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సినిమా పురస్కారాలను అందించనుంది. జూన్ 14న హైదరాబాద్ హైటెక్స్‌లో 2024 గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. కాగా ఈ అవార్డుల్లో 'పుష్ప 2' చిత్రానికి గానూ అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే ప్రభాస్ కల్కి ఉత్తమ చిత్తంగా నిలిచింది. వీటితో పాటు పలువురు సినీ ప్రముఖులు, చిత్రాలకు గద్దర్ అవార్డుల్లో స్థానం దక్కింది. ఈ క్రమంలో గద్దర్ అవార్డు విజేతలకు పలువురు సినీ ప్రముఖులు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి గద్దర్ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక పోస్ట్ పెట్టారు.

ప్రతిష్ఠాత్మక గద్దర్ అవార్డులు అందుకోబోతున్న విజేతలు అందరికీ శుభాకాంక్షలు. ఇలాంటి అవార్డులు మన లాంటి నటులకు రెట్టింపు ఉత్సాహాన్ని ఇస్తాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ అద్భుతమైన సంప్రదాయాన్ని పునరుద్ధరించడం చాలా సంతోషం. ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆయన మంత్రివర్గానికి, అధికారులకు ధన్యవాదాలు' అని చిరంజీవి పేర్కొన్నారు. అంతకు ముందు టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా గద్దర్ అవార్డు విజేతలకు అభినందనలు తెలిపారరు.

# కాంగ్రెస్ నేతలకు గుడ్‌న్యూస్..

## కీలక కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ



ఢిల్లీ: తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఏఐసీసీ శుభావార్త తెలిపింది. టీపీసీసీలో పలు కమిటీలను ఇవాళ(గురువారం) ఏఐసీసీ నియమించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. రాజకీయ వ్యవహారాలు, సలహా, డీ లిమిటేషన్, సంవిధాన్ బచావో కార్యక్రమం, డిసిప్లీనరీ కమిటీలను ప్రకటించింది. తెలంగాణ కాంగ్రెస్‌కు ఐదు కమిటీలను నియమించింది. 22 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని, 15 మందితో సలహా కమిటీని ఏఐసీసీ ఏర్పాటు చేసింది. ఈ రెండు కమిటీలకు ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సారథ్యం వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో 'డీ లిమిటేషన్' కమిటీని, పి. వినయ్ కుమార్ చైర్మన్‌గా 16 మందితో సంవిధాన్ బచావ్ కార్యక్రమ కమిటీ, ఎంపీ మల్లు రవి నేతృత్వంలో ఆరుగురితో డిసిప్లీనరీ కమిటీలను ఏఐసీసీ నియమించింది.తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్ చర్చించారు. ఇవాళ వర్కింగ్ ప్రెసిండెట్లు, ప్రధాన కార్యదర్శుల జాబితాను ప్రకటించాలని ఏఐసీసీ భావించింది. వివిధ కోణాల్లో కూర్పు నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ విస్తరణకు, పీసీసీ ప్రధాన కార్యవర్గం ఏర్పాటుకు లింక్ చేసింది. తదుపరి రేవంత్‌రెడ్డితో సహా తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యులతో చర్చించిన అనంతరం కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై ప్రకటన ఉంటుందని ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో జరిగిన సమావేశానికి రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ హాజరయ్యారు. ఇతర అంశాలతో పాటు తెలంగాణ పీసీసీ కార్యవర్గ కూర్పుపై ముగ్గురు నేతలు చర్చించారు.

# కవిత ఎపిసోడ్‌పై ఎంపీ ఈటల రాజేందర్ షాకింగ్ కామెంట్స్

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ చర్చనీయాంశంగా మారింది. బీజేపీతో బీఆర్ఎస్ కలవబోతుందని కవిత లేఖ ద్వారా తెలిపారు. ఈ పరిణామాలను రెండు పార్టీల్లోని నేతలు ఖండిస్తున్నారు. తాజాగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ వ్యాఖ్యలపై స్పందించారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు.. నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరమని అన్నారు. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు ఎంపీ ఈటల రాజేందర్. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఈటల రాజేందర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ స్టేట్ ఫైట్ తప్పా.. స్ట్రీట్ ఫైట్ చేయదని స్పష్టం చేశారు. నీచ రాజకీయాల తాము చేయబోమని తేల్చిచెప్పారు. పదేళ్లలో కేసీఆర్‌ని నమ్మి ప్రజలు మోసపోయారని.. ఆ తర్వాత కాంగ్రెస్‌ని నమ్మి ప్రజలు మరోసారి మోసపోయారని చెప్పారు. నేతల మధ్య కంచెలు నాటింది



కేసీఆర్.. దాన్ని రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది తన సంస్కారమని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఒక ఎంపీగా, మాజీ ఆర్థిక మంత్రిగా హాజరవుతానని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



మేడ్చల్: భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. భారత్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో ఇవాళ(గురువారం) జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్?ఆర్? విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి %ఖ+=% కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా ప్రజలు గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తు చేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# ప్రభుత్వం రైతాంగానికి అండ.



ఖమ్మం జిల్లా: చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో రైతులు ( ఈ ఏడాది ధాన్యం పండించారని, 65 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతాంగం పండించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా లో డిప్యూటీ సీఎంతోపాటు ఇన్చార్జ్ మంత్రులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలబడిందని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతాంగానికి వారం రోజుల్లలో వారి ఎకౌంట్లలో డబ్బులు వేస్తామని భట్టి విక్రమార్క చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయమని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని భట్టి విక్రమార్క అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి ఒకేసారి 3,500 కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతరం ఇళ్ల మంజూరు ప్రక్రియ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలతో ఆడుకున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగు లక్షల 50 వేల ఇళు మంజూరు చేసి పేదలకు అందజేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలన్నారు. చిన్న పొరపాటు కూడా జరగడానికి వీల్లేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం ఆదేశాలు పాటిస్తాం

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని, ప్రస్తుతానికి ఉన్న చర్యలన్ని హెూల్డింగ్‌లోకి వెళ్లిపోతాయని అన్నారు. కొత్త పాస్‌పోర్ట్ జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని తెలిపారు. పాస్‌పోర్ట్ ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలని ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర చర్యలు అన్ని కూడా హెూల్డింగ్‌లోకి పోతాయని చెప్పారు సీవీ ఆనంద్. హైదరాబాద్ జోనల్‌లో నూతనంగా సైబర్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించినట్లు సీవీ ఆనంద్ తెలిపారు. నిన్నటి వరకు కమిషనరేట్‌కు ఒకే సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ ఉండేదని చెప్పారు. నేటి నుంచి జోన్ల వారిగా సైబర్ పోలీస్ స్టేషన్‌లు అమల్లోకి రానున్నాయని అన్నారు. నగరవ్యాప్తంగా రోజురోజుకూ సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతున్నాయని చెప్పారు. జోన్ల వారిగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ఇవాళ(గురువారం) మధ్యాహ్నం 3గంటలకు సీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. బాధితులకు వేగంగా సేవలు అందించేందుకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో సీవీ ఆనంద్ మాట్లాడారు.

# సంపాదకీయం

భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని వ్యవస్థాపించిన భారత జాతీయవాదం భ్రష్టమైపోలేదూ? ఇటీవలి భారత్%-%పాకిస్థాన్ సైనిక సంఘర్షణలు, తదనంతర పరిణామాలే ఆ వతనానికి నిదర్శనం. మనం 'అతి జాతీయవాదులు'గా రూపొందామని నేను అనడం లేదు. మన జాతీయవాదం అతిగా అనుకరణప్రాయమైపోవడమే అసలు సమస్య. భారత జాతీయవాద సమున్నత వారసత్వాన్ని ఒక కాపీ క్యాట్ (అంధానుకర్త) జాతీయవాదం స్వాయత్తం చేసుకున్నది. ఒక హిందూ%-%పాకిస్థాన్‌ను సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. ఈ పథ భ్రష్టత్వానికి నరేంద్ర మోదీని, బీజేపీని, ఆరెస్సెస్‌ను తప్పుపట్టలేము.

అలీఖాన్ మహమూదాబాద్ కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలు (అతడి సోషల్ మీడియా పోస్టులపై దర్యాప్తునకు ముగ్గురు ఐపీఎస్ అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది) మాత్రమే కాకుండా ఆ కేసు విచారణ జరిగిన తీరుతెన్నులూ దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని చెప్పక తప్పదు. పౌరుల హక్కుల కంటే జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తున్నట్టు ఆ కేసు విచారణ తేటతెల్లం చేసింది. యుద్ధకాలంలో అయినా ఒక మోస్తరు భిన్నాభిప్రాయాలను, ప్రశ్ననూ సహించలేక పోవడం భారత జాతీయవాద సంప్రదాయానికి విరుద్ధం. జాతీయవాదం, పౌర స్వేచ్ఛల మధ్య పోటీ పెట్టడం, వాటిలో ఒకదాన్ని ఎంచుకోమనడం భారత జాతీయవాద సంప్రదాయం కానేకాదు. క్విట్ ఇండియా ఉద్యమ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్‌ను అడగండి. తన జాతీయవాదం, కశ్మీర్, నాగాలాండ్ వ్యవహారాలపై సత్యం చెప్పడంలో తన విధ్యుక్త ధర్మం మధ్య ఘర్షణ ఉన్నదని ఆయన భావించలేదు. 1962 యుద్ధం అనంతరం కూడా ఆయన చైనా ప్రజల పట్ల తన స్నేహ భావాన్ని నిర్భయంగా వ్యక్తం చేశారు. పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు వ్యతిరేకంగా జాతీయవాదానికి ప్రాధాన్యమివ్వడమంటే ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జాతీయవాదానికి ప్రాముఖ్యమివ్వడమే. ఆపరేషన్ సిందూర్‌ను హృదయ పూర్వకంగా సమర్థించినవారు సైతం ప్రజాస్వామిక జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తే పాలకుల దృష్టిలో జాతి వ్యతిరేకులు అయిపోతున్నారు! కాల్పుల విరమణ విషయమై మన ప్రభుత్వ అధికారిక వైఖరికి భిన్నమైన అభిప్రాయాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పలుమార్లు వ్యక్తం చేశారు. ఇబ్బందికరమైన వాదనలూ ఆయన బహిరంగంగా చేశారు. అయితే ఈ విషయమై ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించడం లేదు. ప్రభుత్వ మౌనాన్ని నిశితంగా విమర్శించిన వారిపై ప్రశ్నలు గుప్పిస్తున్నారు.

అటల్ బిహారీ వాజపేయిని గుర్తుచేసుకోండి. 1962 యుద్ధంలో భారత్ పరాజయంపై ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెహ్రూ అనుసరించిన చైనా విధానాన్ని రామ్‌మనోహర్ లోహియా తీవ్రంగా విమర్శించారు. వాజపేయిని కానీ, లోహియాను కానీ ఎవరూ జాతి వ్యతిరేకులు అని నిందించలేదు. దేశ ప్రజల కంటే జాతే ముఖ్యమని ప్రతిపాదిస్తున్నారు. సైద్ధాంతిక, సాంస్కృతిక భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను జాతి వ్యతిరేకమైనవిగా పరిగణిస్తున్నారు. తర్కాన్ని తలకిందులు చేస్తున్నారు. పహల్గాం అనంతరం కశ్మీరీలు, ముస్లింలపై దాడి చేసినవారు కాకుండా మతపరమైన చీలికలు సృష్టిస్తున్నారనే ఆరోపణను అలీఖాన్ మహమూదాబాద్ ఎదుర్కొంటున్నారు. కల్నల్ సోఫియా ఖురేషిని పాకిస్థాన్ సోదరి అని బీజేపీ మంత్రి విజయ్ షా ఆక్షేపించగా, ఆమెను అవమానపరిచారనే అభియోగాన్ని మహమూదాబాద్‌పై మోపారు. సమైక్యత స్థానంలో ఏకరూపతకు ప్రాధాన్యమిస్తున్నారు. పహల్గామ్ అమానుష విషాదం సమస్త భారతీయులను ఏకం చేసిన తరుణంలో కూడా ఒక అంతర్గత శత్రువు అవసరమయ్యాడు. ఈ ధోరణి భారత జాతీయవాదానికి పూర్తిగా విరుద్ధం. భిన్నసామాజిక వర్గాలవారిని, భిన్న ప్రాంతాలను సమైక్యపరిచిన సర్దార్ పటేల్ స్ఫూర్తి ఏమైపోయింది?

# నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి పడి కార్మికుడి మృతి



**శేరిలింగంపల్లి, మే 29, నమస్తే హైద్రాబాద్:** నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదినగూడ లో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్గఢ్ కు చెందిన బికెన్ (21), ప్రమాదవశాత్తు భవనం మూడవ అంతస్తు నుండి క్రింద పడిపోయాడు. ఘటనలో తీవ్రంగా గాయపడి తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించి, భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతోనే ఘటన...**

మదినాగూడలో కొనసాగుతున్న నిర్మాణం యాజమాన్యం సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం చోటు చేసుకుందని కార్మిక సంఘం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

# ప్రజా గొంతుక మందుల సామెల్ కు మంత్రి పదవి ఇవ్వాలి

## చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 29:**

నికార్సైన మాదిగ జాతి బిడ్డ, అసెంబ్లీలో ప్రజల గొంతుకై నిత్యం పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే తెలంగాణ ఉద్యమకారులు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ కు మంత్రి పదవి ఇవ్వాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ... సామెల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు కోట్ల రూపాయల నిధులతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే కు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. తెలంగాణ జనాభాలో 18 శాతం మంది మాదిగలు ఉన్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుతో సీఎం రేవంత్ రెడ్డి మాకు న్యాయం చేశారని, రాజీయంగా కూడా గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఉంటారని పేర్కొన్నారు. మాదిగలు పార్టీకి చేసిన సేవలను గుర్తించాలని, ఈ వెనుకబడ్డ తుంగతుర్తి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి ఎమ్మెల్యే సామెల్ కు మంత్రి పదవి ఇస్తే న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఘన స్వాగతం పలికిన ఎన్నారైలు

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) :** బుధవారం అమెరికా డల్లాస్ చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు భారీ ఎత్తున 250 కార్లతో ర్యాలీ తీసి గణ స్వాగతం పలికిన ఎన్నారై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నారై లతో మాట్లాడుతూ అమెరికా డల్లాస్ లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భారీ ఎత్తున చేయాలని ఎన్నారైలకు పిలుపునిచ్చారు.



# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి

## వెంపటి వెంకటేశ్వర్ రావు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 29:**
ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మద్దిరాలలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు బ్రహ్మదేవర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ఆర్యవైశ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మహిళ కళాబృందం డాన్స్ లతో మైమరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సంఘటితంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఆర్య వైశ్యులు అంది వచ్చిన ప్రతి ఎన్నికల్లో పాల్గొని తమ సత్తాను చాటాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. రానున్న రోజుల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ నిధులు మంజూరుకు కృషి చేస్తామని అన్నారు. జూన్ 15న సూర్యాపేటలో నూతన జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మహంకాళి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా ఈగల లక్ష్మయ్య కోశాధికారిగా వంగపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరీ శంకర్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బండార్ రాజా, జిల్లా నాయకులు నూనె నాగన్న, తాటికొండ సీతయ్య, ఓరుగంటి శ్రీనివాన్, బ్రహ్మదేవర బిక్షం, మహంకాళి ప్రణీత్, మహంకాళి సోమయ్య, సూర్యనారాయణ, మాశెట్టి వెంకన్న, తల్లాడ సురేష్, తల్లాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు విత్తనాలు విక్రయించాలి

## మండల స్పెషల్ ఆఫీసర్ కె అశోక్



**నాగారం నమస్తే హైదరాబాద్: (మే 29)**
ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు విత్తనాలను విక్రయించాలని రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని నాగారం మండల స్పెషల్ అధికారి జిల్లా విద్యాధికారి కె అశోక్ అన్నారు. గురువారం మండలంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసి విత్తనాలను పరిశీలించారు .అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మవద్దని నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అందజేయాలని, విత్తన కొరత రాకుండా విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించినారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచి బిల్ తీసుకుని మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. అదేవిధంగా స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలు ప్రారంభం కావడం కంటే ముందే యూనిఫాంలు తయారు చేయాలని వారికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీవో మారయ్య, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ పాల్గొన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు ఏకంగా ఎన్నిక

సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు
సహాయకార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాలుగవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు ను, సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. వీరితోపాటు ఏడుగురు సభ్యుల మండల కార్యవర్గం బత్తినేని హనుమంతరావు, పోతురాజు రాజేశ్వరరావు, బొల్లు ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యానపు హైమావతి, ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


# ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

## ఎస్ ఐ చలికంటి నరేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ (గరిడేపల్లి)ఇంచార్జ్ షేక్ మీరా మే 29:** ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ చలికంటి నరేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రధాన రహదారిపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమాలను తొలగించారు. ట్రాఫిక్ కు అడ్డంగా నిలిచే వాహనాలను తొలగించి, డ్రైవింగ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ వయసులో వాహనాలు నడపడం చాలా ప్రమాదకరమని, ఒక్కసారి పట్టుబడితే మోటార్ వాహన చట్టం ప్రకారం 25 సంవత్సరాల వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రమాద నివారణ కోసం రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మోటార్ సైకిల్, ఆటో, కార్లు వంటి వాహనాలు నడుపుతూ నిబంధనలు పాటించని వారిపై ఫైన్ లు విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ఓవర్ స్పీడ్, డ్రైవింగ్లో మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. రోడ్డు సంకేతాలను పాటించాలి. ఫుట్‌పాత్ మీద పార్కింగ్ చేసిన వాహనాలను సీల్ చేస్తాం హెచ్చరించారు. రోడ్డుమీద ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ సురేష్ రెడ్డి, యువరాజు, అవినాష్, ప్రశాంత్ కుమార్, గోపయ్య, సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రైల్వే ఖాతాలో మరో మైలురాయి.



దేశవ్యాప్తంగా కనెక్టివిటీ మెరుగుపర్చడంలో భారత రైల్వే శాఖ కొత్త రూట్లలో కొన్ని రైళ్లను ప్రారంభించింది. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలలో రైలు పట్టాలు, రైళ్లను మెరుగుపరచడంలో భారతీయ రైల్వేలు నిమగ్నమై ఉన్నాయి. మణిపూర్‌లో ముఖ్యమైనదిగా పరిగణించే నోనీ బ్రిడ్జి పునరుద్ధరణ పనులు తుది దశకు చేరుకున్నాయి. నంబర్ 164పై గిర్డర్‌లను ఏర్పాటు చేసే పనిని పూర్తి చేయడం ద్వారా ఈశాన్య సరిహద్దు రైల్వే (%చీఖీ=%) పెద్ద విజయాన్ని సాధించింది. భారతదేశంలో ఇంజనీరింగ్ ప్రపంచంలో ఇది అతి పెద్ద విజయంగా భావిస్తోంది.నోని బ్రిడ్జి, ఒక ఇంజనీరింగ్ అద్భుతం. 141 మీటర్ల పొడవుతో ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే పియర్ వంతెన. ఇది 111 కి.మీ పొడవైన జిరిబామ్-ఇంఫాల్ క్యాపిటల్ కనెక్టివిటీ ప్రాజెక్ట్‌లో అంతర్భాగం. ఈశాన్య సరిహద్దు రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కపింజల్ కిషోర్ శర్మ విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఇటీవల వంతెన చివరి స్పాన్‌ను విజయవంతంగా నిర్మించామని, తద్వారా ఈ ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌లోని 8 స్పాన్‌లను ఏర్పాటు చేసే పని పూర్తయిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వంతెన వీడియోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసి సమాచారం ఇచ్చారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టాన్ని తీసుకరావాలి



సైదాపూర్, మే 29 రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టం తీసుకరావాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ ప్రారంభోత్సవం సైదాపూర్ మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరెడ్డి మాట్లాడుతూ వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రైతుల వద్దకు దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు వెళ్లి వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల గురించి తెలియ జేయడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బిడ్డ అని, అందుకే రైతులకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. ధరణిలో అనేక లోపాలు ఉండడం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారని, ఆ లోపాలను సవరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుక వచ్చిందన్నారు. ఉపాధిహామీ పనులను వ్యవసాయానికి అనుసందానం చేయాలని ఆయన కేంద్రానికి సూచించారు. రైతులను అభివృద్ధి చెసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ గ్రామంలో రైతులకు అండగా ఉండే విదంగా ఆదర్శ రైతును నియమించే విదంగా కొత్త పాలసీ తీసుకవస్తున్నామని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని ప్రకటిస్తారన్నారు. 15 రోజుల పాటు వికసత్ కృషి సంకల్ప్ అభియాన్ ఈ నెల 29 నుంచి జూన్ 12 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఉంటుందని డీడీజీ, ఐసీఏఆర్ (ఎడ్యుకేషన్) అగ్రవాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలతో పాటు ఐటీఆర్ఆర్, ఎన్ఏఏఆర్ఎం శాస్త్రవేత్తలు పాల్గొంటారని రైతుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కార మార్గాలు చూపుతారన్నారు. కార్యక్రమంలో అటారి జోన్ డైరెక్టర్ షేక్‌యన్ అటారి, టీఎస్ఎస్ఓసీఏ డైరెక్టర్ కేశవులు, అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** , పట్టణానికి చెందిన ఎన్నారై దాసరి రమేష్ స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది.ప్రతి ఒక్కరూ సేవా స్ఫూర్తితో మన స్కంధపురి లో భాగంకావాలనిఆకాంక్షిస్తున్నారు.

# ప్రముఖ ఆంగ్ల ఉపన్యాసకులు కె. మణిపాల్ రెడ్డి మృతి



కందుకూరు, పట్టణ%శీ%లో నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు ఆంగ్ల విద్యను నిరంతరాయంగా బోధిస్తూ ,ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఉద్దండుని గా పేరు ప్రఖ్యాతలు గడించి, అనేక కళాశాలలో, పాఠశాలల్లో రాజీ లేకుండా, విద్యార్థులకు ఆంగ్ల విద్యపై మక్కువ కలిగే విధంగా బోధించిన, మహా మహోపాధ్యాయులు అనారోగ్య కారణంగా మరణించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు పలువురు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

# సినీ హీరో సుమన్ చేతుల మీదుగా విజయీభవ ప్రతిభా పురస్కారం అవార్డును అందుకున్న మంద కావ్య



**నమస్తే హైదరాబాద్ :** చింతలపాలెం కస్తూరిబాయ్ మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం ) పదవ తరగతి పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన హుజూర్ నగర్ పట్టణం 11వ వార్డుకు చెందిన మంద కావ్య తండ్రి బాసు. కోదాడలో విజయీభవ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభా పురస్కారం అవార్డును ప్రముఖ సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు

# మద్దతు ధరలపై అన్నదాత అసంతృప్తి

వచ్చే వానాకాలం, యాసంగి సీజన్లకు గాను కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధరలపై జిల్లా రైతాంగం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నది. రెండు సీజన్లలో రైతులు అత్యధికంగా వరి సాగు చేస్తున్నప్పటికీ, క్వింటాలుకు 69 రూపాయలు మాత్రమే పెంచింది. గతేడాది కంటే 31 రూపాయలు తక్కువ. పత్తి పంటకు ధర ఆశించిన స్థాయిలో పెంచినప్పటికీ, మార్కెట్‌లో మద్దతు ధరలు దక్కక రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో పత్తికి ప్రత్యా మ్నాయంగా వరి సాగు వైపు అడుగులు వేస్తున్నారు. గత ఐదేళ్ల నుంచి యేటా క్రమంగా పత్తి పంట తగ్గుతూ వస్తున్నది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో 14 రకాల పంటల మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

# నూతల పాటి రమాదేవి మృతి



గుడ్లూరు: మండలం లోని చేవూరు గ్రామ సిపిఎం నాయకులు, రిటైర్డ్ వీఆర్వో నూతలపాటి వెంకటేశ్వర్లు సతీమణి రమాదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేటు వైద్యశాల చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు. రమాదేవి సిపిఎం సానుభూతిపరురాలుగా, పార్టీకి సహాయ సహకారాలు అందించేవారని, పార్టీ కార్యకర్తలు నాయకులు ఎవరు ఇంటికి వెళ్లిన ఆప్యాయంగా పలకరించేవారని, అనారోగ్యంగా ఉన్నప్పటికీ, భోజనం వండి పెట్టే దాంట్లో ముందు ఉండేవారు. రమాదేవి అంత్యక్రియలు, శుక్రవారం ఉదయం 11.30 నిమిషాలకు, తన స్వగ్రామం చేవూరు గ్రామంలో జరుగుతాయని, అనంతరం తన పార్టీవదేహాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి దానం చేస్తారని. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు .

# యోగాతో మనసుకు సుస్థిరం. .. డాక్టర్ గద్దె ఏడుకొండలు





నమస్తే హైదరాబాద్ : నిత్యం అనేక పనులతో ఒత్తిడి కలుగుతుంది. ఆ ఒత్తిడిని యోగ తో జయించి మనసుకి సుస్థిరం చేస్తుందని జిల్లా ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ గద్దె ఏడుకొండలు అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం పామూరు గ్రామ సచివాలయం 1 కార్యాలయం నందు మూడవరోజు ట్రైనర్ పంచాయతీ కార్యదర్శి గుడిపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగినది. డాక్టర్ గద్దె ఏడుకొండలు మాట్లాడుతూ యోగా చేయటం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని యోగా చేశారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్రం ఆవిష్కర్ణ



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో వాగు ఒడ్డున నూతనంగా నిర్మించబడిన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కరపత్రాలు చిలుకూరు గౌడ సంఘ నాయకులు ఆవిష్కరించారు. జూన్ 6వ తేదీన జెండాలు ఎత్తుట, 7వ తేదీన విగ్రహాల ఊరేగింపు, 8వ తేదీ ఉదయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 9వ తేదీన వనభోజనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమమునకు పెద్ద ఎత్తున చిలుకూరు, చిలుకూరు గ్రామ పరిసరాల ప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్ మద్దిరాల గంగాధర్





నమస్తే హైదరాబాద్ : గారపాడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ తెలుగు వారి గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా యావత్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజంలో అట్టడుగున్న ఉన్న పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే లక్ష్యంగా 2రూపాయల కిలోబియ్యం, జనతావస్త్రాలు, పక్కాగృహాల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను తొలిసారిగా ప్రవేశపెట్టి సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా అన్న ఎన్టీఆర్ నిలిచారని చెప్పారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తే, చంద్రబాబు తెలుగువారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ నడచిన మార్గం స్ఫూర్తి దాయకమని ఆయన చూపిన మార్గంలో టీడీపీ కార్యకర్తలు నడవాలని సూచించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్ మరియు పొదిలి కోటేశ్వరరావు పెనుముచ్చు రమేష్ మేడ రమణ బాబు కొండమీది శ్రీనివాసరావు కొంక సారీలు ఉట్లపల్లి కోటేశ్వరరావు ఆరికట్ల సాగర్ వేమవరపు వెంకటేశ్వరరావు బండారు రామయ్య గోపి నగేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎర్రగుంట వాగు పూడికతీత పనులు

## స్పందించిన అధికారులు

## ఆక్రమణలు తొలగించాలి

## లైనింగ్ తో శాశ్వత పనులు చేపట్టాలి

## సామాజిక కార్యకర్తలు కస్తూరి రాములు, పొట్ట జగన్మోహన్రావు



నమస్తే హైదరాబాద్ : ఎట్టకేలకు "ఎర్రకుంట "వాగు పూడికతీతపనులు ప్రారంభమయ్యాయి. గత ఆగస్టులో వచ్చిన వరదలకు ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడిన విషయము ప్రజలకు విధితమే. అప్పటినుండి వాగుకు సంబంధించిన మరమ్మత్తులు ఏమి జరగలేదు. పలుమార్లు మరమ్మత్తులు చేపట్టాలని సామాజిక కార్యకర్త కస్తూరి రాములు మున్సిపల్ అధికారులకు విన్నవించారు. వర్షాకాలం దగ్గర పడుతున్నందున పూడిక పనులు చేపట్టాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఆ మేరకు స్పందించిన అధికారులు పనులు చేపట్టడం జరిగింది. రామాపురం కట్ట కొమ్ముగూడెం నుంచి ఉత్తం పద్మావతి నగర్ నుంచి వరద పెద్ద మొత్తంలో కోదాడ పట్టణం పైకి వరదల సమయంలో వస్తున్నది. దానివల్ల పట్టణంలోని అనేక ప్రాంతాలు జలమయం అవడమే కాకుండా ఆస్తి నష్టం ప్రాణ నష్టం కూడా జరుగుతున్నది. కావున వాగుపై ఉన్న ఆక్రమ కట్టడాలను తొలగించి వరదల నుంచి ప్రజలను కాపాడాలని పట్టణ వాసులు పలువురు కోరుతున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత ప్రాతిపదికన లైనింగ్ చేపట్టి సమస్యను పరిష్కరించాలని సామాజిక కార్యకర్తలు కస్తూరి రాములు, పొట్ట జగన్మోహన్రావు కోరుతున్నారు. స్పందించి పనులు చేపట్టిన అధికారులకు కృతజ్ఞతలు వారు తెలిపారు.

# మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు







నమస్తే హైదరాబాద్ : ది. 29-05-2025 న సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం కొత్త గుడిబండ గ్రామంలో షేక్ అజీమ్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు మన గ్రామంలో మొట్టమొదటిగా ఇల్లుకి స్లాబ్ పోస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తనకు చేసిన మేలుకి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి, కోదాడ అభివృద్ధి ప్రదాత కోదాడ శాసన సభ్యురాలు అమ్మ పద్మావతి రెడ్డి గారికి, కృతజ్ఞతలు తెలియజేస్తూ తన సంతోషం మేరకు గౌరవ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ తుమాటి వరప్రసాద్ రెడ్డి గారికి, గుడిబండ గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ రఫీ గారికి, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించి తన సంతోషాన్ని పంచుకున్నాడు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హసన్ అలీ, షబ్బీర్, అస్గర్, సద్దాం హుస్సేన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ అజీమ్ మాట్లాడుతూ ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీకి మన కోదాడ శాసన సభ్యురాలు అమ్మ పద్మావతి రెడ్డి గారికి తన కుటుంబ%శీ% రుణపడి ఉంటుందని పార్టీ విజయానికి ఎల్లవేళల తన శక్తికి మించి పనిచేస్తానని తెలియజేసినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు అక్కడ ఉన్న అందరికీ స్వీట్లు పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే





నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మూడవరోజు నిర్వహించిన మహానాడు సభకు భారీగా తరలి వచ్చిన పెదకూరపాడు నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, నియోజవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలతో మమేకమై వారికి లంచ్ ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## సౌమిత్ ఆధ్వర్యంలో సింహా నాటకం ప్రదర్శన



నమస్తే హైదరాబాద్ : బుధవారం రాత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని సినిమాలను స్మరించుకుంటూ పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ ఆధ్వర్యంలో సింహ అనే సాంఘిక నాటకాన్ని పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రదర్శించారు చుట్టుపక్కల నుండి పరిసర గ్రామ ప్రజలు నాటకాన్ని తిలకించడానికి భారీ ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామస్తులు పాత్రధారులు చౌదరిని శాలువాతో ఘనంగా సత్కరించారు

## మహానాడుకు హాజరైన వట్టికూటి సైదారావు

నమస్తే హైదరాబాద్ : : కడపలో నిర్వహించిన మూడు రోజుల మహానాడులో పాల్గొన్నారు పెదకూరపాడు మండలం లగడపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు శరవన్ కోల్డ్ స్టోరేజ్ అధినేత వట్టికూటి సైదారావు మూడు రోజులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి ఉన్నారు పరిటాల సునీతతో కలిసి ఒంటిమిట్ట రాముల వారి దేవాలయంలో సైదారావు పూజలు నిర్వహించారు లగడపాడు నుండి సైదారావుఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడుకు హాజరయ్యారు



## చీరాల మండలంలో ఎక్సైజ్ దాడులు ఒకరు అరెస్ట్



నమస్తే హైదరాబాద్ : చీరాల: గురువారం చీరాల మండలం లో గల వివిధ ప్రదేశాలలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి రామ్ నగర్ గ్రామంలో గల సాల్వేషన్ ఆర్మీ చర్చి దగ్గర గల దేవర ఎలిష ఇంటి వద్ద ఒక ప్లాస్టిక్ క్యాన్ లో 8 లీటర్ల నాటుసారాయి మరియు ఒక ప్లాస్టిక్ గొనె సంచిలో 20 కేజీల కరక్కాయ మరియు ఒక ప్లాస్టిక్ కవరులో 0.250 గ్రాముల సూపర్ ఫాస్పేట్ దొరికినవి సదరు ముద్దాయిని అదుపులోనికి తీసుకొని ఎక్సైజ్ చట్ట%శీ% ప్రకారం నాటుసారాయి కలిగి ఉండుట మరియు రవాణా చేయటం మరియు అమ్ముట నేరమని తెలిపి అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఈ దాడిలో ఈ దాడిలో చీరాల ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగేశ్వరరావు తో పాటు చీరాల పోలీస్ సిబ్బంది మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న పర్యటనను విజయవంతం చేయండి గజ్జల



నమస్తే హైదరాబాద్ : వచ్చేనెల మూడవ తేదీ సత్తెనపల్లి నియోజకవర్గంలో జగనన్న పర్యటనను విజయవంతం చేయాలని సత్తనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మూడో తేదీ మండలంలోని రెంటపాళ్ళ గ్రామానికి జగనన్న వస్తున్నాడని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సత్తనపల్లి నియోజకవర్గం నుండి వేలాది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని గజ్జల తెలిపారు

## ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

నమస్తే హైదరాబాద్ : )అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం

మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే..

ఉన్నత శిఖరాలు ఎదగాలంటే చదువుతోనే సాధ్యం

ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుపడా-లంటే పరిసరాలు, మౌలిక వసతులు బాగుండాలి

గౌ.శ్రీ, కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలు మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు

మీ...నలమాద పద్మావతిరెడి శాసనసభ్యురాలు - కోదాడ నియోజకవర్గం

## జగన్ పర్యటన ప్రాంతాన్ని పరిశీలించిన వైసీపీ నాయకులు



నమస్తే హైదరాబాద్ : జూన్ 3న పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన పర్యటన కార్యక్రమంలో భాగంగా పర్యటన ప్రాంతాన్ని పరిశీలించిన

కోఆర్డినేటర్ తలసరి రఘురాం, ఎమ్మెల్సీ లెల్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి విడుదల రజిని నరసరావుపేట మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.

సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి రూరల్ మండల పరిధిలోని రెంటపాళ్ళ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గ్రామ ఉపసర్పంచ్ కొర్లకుంట శివ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించనున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.

శివ నాగమల్లేశ్వరరావు సంవత్సరీకానికి వచ్చి వారి విగ్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించనున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్, జిల్లా, పట్టణ, మండల, గ్రామ, అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల రూరల్ పోలీస్ స్టేషన్కు కె యస్ ఆర్ హ్యాండ్లూమ్స్ తరపున 15 స్టాపర్స్






నమస్తే హైదరాబాద్ : చీరాల: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ వేగంగా వెళ్లే వాహనాలు వేగాన్ని నియంత్రించుటకు అవసరమైన స్టాపర్స్ గురించి చీరాల కె ఎస్ ఆర్ హ్యాండ్లూమ్స్ యాజమాన్యాన్ని కోరగా గురువారం చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ కు కె ఎస్ ఆర్ హ్యాండ్లూమ్స్ తరపున మేనేజర్ స్వామి ఆధ్వర్యంలో 15 స్టాపర్స్ అందజేయడం జరిగింది ఇందుకుగాను చీరాల డిఎస్పి మరియు చీరాల రూరల్ సిఐ మరియు రూరల్ ఎస్సై కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు



# సినిమా



## అద్దె ఇంట్లో ఉంటున్న టాలీవుడ్ స్టార్ హీరోయిన్..

చాలా మంది హీరోయిన్స్ ఈ మధ్య ఒక ఒక్క సినిమాతో క్రేజ్ సొంతం చేసుకుంటున్నారు. ఓవర్ నైట్‌లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. మరికొంతమంది ప్రయత్నిస్తూ.. ఎదో ఒకసినిమాతో సక్సెస్ అవుతున్నారు. పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా అంతే.. వరుసగా సినిమాలు చేస్తూ.. మొన్నీమధ్యనే భారీ హిట్ అందుకుంది. ఈ అమ్మడు నటించిన సినిమా ఏకంగా రూ. 400కోట్లకు పైగా వసూల్ చేసింది. నటన పరంగా విమర్శకుల ప్రశంసలు అందుకుంది ఆ హీరోయిన్. ఇంతకు ఆమె ఎవరో కనిపెట్టారా.? భారీ హిట్ అందుకున్నప్పటికీ ఇప్పటికి అద్దె ఇంట్లోనే ఉంటుంది ఆమె. ఇంతకు ఆ టాలెంటెడ్ హీరోయిన్ ఎవరో కనిపెట్టరా.? నటన పరంగానే కాదు అందంతోనూ ఆకట్టుకుంది. గ్లామర్ డాల్ గా పేరు తెచ్చుకుంది. ఇంతకూ ఆమె ఎవరంటే.. పై ఫొటోలో కనిపిస్తున్న అందాల భామ ఎవరో కాదు.. హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న అదా శర్మ. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన హార్ట్ ఎటాక్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. నితిన్ హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ ఈ అమ్మడు తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది. ఆ తర్వాత ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోయింది. ఆతర్వాత సెకండ్ హీరోయిన్ గా ఒకటి రెండు సినిమాలు చేసింది.ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ లేడీ ఓరియేంటేడ్ మూవీస్ చేస్తోంది అదా శర్మ. అక్కడ కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది. ఇక అదా శర్మ నటించిన ది కేరళ స్టోరీ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఏకంగా రూ. 400కోట్లు వసూల్ చేసింది. ఈ సినిమా పై ఎన్ని విమర్శలు వచ్చినప్పటికీ ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అయితే అదా శర్మ ఇటీవలే దివంగత బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ ఇంట్లోకి దిగింది. ఎక్కడైతే సుశాంత్ సూసైడ్ చేసుకొని చనిపోయాడో అదే ఫ్లాట్ లో ఆమె అద్దెకు దిగింది. నెలనెలా రెంట్ పే చేస్తుంది అదా శర్మ. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఈ చిన్నదాని క్రేజీ ఫోటోలకు కుర్రాళ్ళు కొంటెగా కామెంట్స్ చేస్తున్నారు.




## పాలన్నం తింటే ఇన్ని లాభాలా..? తయారీకి తక్కువ టైమ్..



పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పాలతో అన్నం వండుకుని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి వివిధ ప్రయోజనాలు లభిస్తాయి. మిల్క్ రైస్ తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాల రైస్ తీసుకోవడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇలా పాలతో తయారు చేసిన అన్నాన్ని తినవచ్చు.పాలు, బియ్యం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉ ంటాయి, ఇవి శక్తికి మూలం. పాలతో కలిపి తింటే అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి. పాలల్లో అన్నం వేసుకుని తినడం కొందరికి చాలా ఇష్టం. పాలు, రైస్ కలిసిన ఆహారం తింటే శరీరానికి తక్షణ శక్తి వస్తుంది. ఉదయాన్నే ఇలాంటి ఆహారం తింటే రోజంతా శక్తివంతంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు పాలన్నం తినడం వలన జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. అంతేకాదు, ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంటుంది. దీంతో తరచూ తినాలనే కోరిక తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తుంది. పాలన్నంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పాలు, బియ్యం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. పాలు, బియ్యం సులభంగా జీర్ణమవుతాయి. పాలన్నంలో ఉ న్న కార్బోహైడ్రేట్లు శక్తి, శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరిచేలా చేస్తుంది.

## గుమ్మడి గింజలు ఎక్కువగా తింటున్నారా..?




గుమ్మడి గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. అందుకే వీటిని రెగ్యులర్‌గా మనం డైట్‌లో యాడ్ చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల్లో విటమిన్ ఇ, ఫైబర్, ఐరన్, కాల్షియం, బి 2, ఫోలేట్, బీటా కెరోటిన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ కూడా మన ఆరోగ్యానికి, శరీరానికి అనేక రకాలుగా ఉపయోగపడతాయి. కాబట్టి, వీటిని రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిది. అయితే, ఏదైనా సరే అతిగా తినటం వల్ల అనర్థాలకు దారితీస్తుందని మనందరికీ తెలిసిందే.. గుమ్మడి గింజల విషయంలో కూడా అంతే. గుమ్మడి గింజల్ని ఎక్కువగా తినటం వల్ల తీవ్ర సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువగా తినటం వల్ల తీవ్రమైన కడుపు నొప్పి, విరేచనాలు కలిగించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. మరికొంత మందిలో ఇవి అలెర్జీలను కూడా కలిగిస్తాయని చెబుతున్నారు. గుమ్మడి గింజలతో అలెర్జీ ఉన్నవారిలో అతిగా తినటం వల్ల తీవ్రమైన గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. ఇప్పటికే లో బీపీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వీటిని తినకపోవటమే ఉత్తమం అంటున్నారు. అలాగే, చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి.అయితే, వీటిని సరైన పద్ధతిలో తిన్నప్పుడు మాత్రమే వాటి పూర్తి ప్రయోజనాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజలను సలాడ్, గ్రానోలా బార్‌లు, స్మూతీలు వంటి వంటకాలలో చేర్చుకుని తీసుకొచ్చు. లేదంటే దొరగా వేయించుకుని కూడా తీసుకొవచ్చు అంటున్నారు.

## ఆర్‌సీబీ బౌలర్ల దూకుడు.. 101 పరుగులకే పంజాబ్ ఆలౌట్..



2025 క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 101 పరుగులకు ఆలౌట్ అయింది. న్యూ చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 14.1 ఓవర్లలో 101 పరుగులకు పంజాబ్‌ను ఆలౌట్ చేసింది. ఇది ప్లేఆఫ్స్‌లో అత్యల్ప స్కోరుకు సమానం. అంతకుముందు 2023లో లక్నో జట్టు ముంబైపై 101 పరుగులు మాత్రమే చేసింది.బెంగళూరు తరపున జోష్ హాజిల్‌వుడ్, సుయాష్ శర్మ చెరో 3 వికెట్లు పడగొట్టారు. యశ్ దయాల్ 2 వికెట్లు, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెపర్డ్ తలా ఒక వికెట్ తీసుకున్నారు. పంజాబ్ జట్టులో మార్కస్ స్టోయినిస్ (26 పరుగులు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ 20 పరుగుల మార్కును దాటలేకపోయారు.పంజాబ్ కింగ్స్: శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), నెహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఉమర్‌జాయ్, హర్‌ప్రీత్ బ్రార్, కైల్ జమీసన్ మరియు అర్ష్‌దీప్ సింగ్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: రజత్ పాటిదార్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్, జోష్ హేజిల్‌వుడ్ మరియు సుయాష్ శర్మ.

## వివాహం సమయంలో అందుకున్న బంగారు ఆభరణాలపై కూడా పన్ను..



మీరు పెళ్లిలో బంగారు ఆభరణాలను బహుమతిగా అందుకున్నారా? అవును అయితే, ఇప్పుడే పన్ను చెల్లించడానికి సిద్ధంగా ఉండండి. పెళ్లి, పండుగ సీజన్‌లో బంగారం లేదా బంగారు ఆభరణాలను బహుమతిగా ఇవ్వడం సర్వసాధారణం. కానీ పెళ్లిలో బంగారు ఆభరణాలను ఇవ్వడం కూడా పన్ను పరిధిలోకి వస్తుందని మీకు తెలుసా. మీరు ఒక ప్రత్యేక సందర్భంలో బంగారు ఆభరణాలు, నాణేలు, బులియన్ లేదా డిజిటల్ బంగారాన్ని బహుమతిగా పొందినట్లయితే, వాటి విలువ రూ. 50,000 కంటే ఎక్కువగా ఉంటే అది ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం వర్గంలోకి వస్తుంది. అయితే, కొంతమంది బంధువుల నుండి వచ్చే బహుమతులు పన్ను రహితంగా ఉంటాయి. బంగారానికి సంబంధించిన చట్టపరమైన నియమాలు ఏంటో తెలుసుకుందాం.పెళ్లి, పండుగ లేదా ఏదైనా ప్రత్యేక సందర్భంలో మీరు బంగారు ఆభరణాలు, నాణేలు, బులియన్ లేదా డిజిటల్ బంగారాన్ని బహుమతిగా పొందినట్లయితే, జాగ్రత్తగా ఉండండి. బంగారం విలువ రూ. 50,000 కంటే ఎక్కువగా ఉంటే, అది ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయంలో చేర్చబడుతుంది. మీరు దానిపై పన్ను చెల్లించాల్సి రావచ్చు. అయితే, బంధువుల నుండి అందుకున్న బహుమతులు పన్ను రహితమైనవి. ఈ వ్యక్తులు అందులో చేర్చారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..